



# తొలి సమయం


దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 147 శుక్రవారం 30-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## పీవోకే తిరిగొస్తుంది రాజ్‌నాథ్

- ఆ రోజెంతో దూరం లేదు
- అక్కడి ప్రజలకు భారత్‌తో అనుబంధం ఉంది
- పాక్‌తో ఎప్పుడు చర్చలు జరిపినా ఉగ్రవాదం, పీవోకేనే కీలకం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, మే 29:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) త్వరలోనే తిరిగొస్తుందని, తాను భారత్‌లో అంతర్భాగమని ప్రకటించుకుంటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పీఓకే ప్రజలు భారత కుటుంబంలో భాగమని, వారు తామంతట తాము భారత్‌వైపు వచ్చే రోజు ఎంతో దూరంలో లేదని చెప్పారు. గురువారం సీఐఐ వార్షిక సదస్సులో రాజ్‌నాథ్ ప్రసంగించారు. "ఒకే భారత్.. శ్రేష్ఠ భారత్ విజన్‌కు కట్టుబడి ఉన్నాం. భౌగోళికంగా, రాజకీయంగా విడిపోయినవారు ఏదో ఒకరోజు ఆత్మగౌరవంతో తిరిగి దేశంలో కలుస్తారని నమ్ముతున్నాను. విడిపోయి ఉన్నా అక్కడి ప్రజలకు భారత్‌తో బలమైన సాంస్కృతిక, మానసిక అనుబంధం ఉంది. అక్కడి వారిలో ఎవరో కొందరు తప్పుదారిపట్టి ఉండవచ్చు. భారత్‌ది ఎప్పుడూ ఏకత్వం, నమ్మకం, ప్రేమమయమైన మార్గమే. పీఓకే ఏదో ఒకరోజు.. 'నేను భారత్. నేను తిరిగొచ్చాను' అని ప్రకటిస్తుందని ఆశిస్తున్నా" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్

## మీడియాతో చిట్‌చాట్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, మే 29:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస‌ను బీజేపీలో విలీనం చేసే ప్రయత్నం జరుగుతోందని, తాను పార్టీలో ఉన్నంతకాలం అది కుదరదన్న ఉద్దేశంతో తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇంటి ఆడబిడ్డనైన తనపై పెయిడ్ సోషల్ మీడియాలో విషప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకోబోనని, తాను నోరు విప్పితే తట్టుకోలేరని హెచ్చరించారు. కేసీఆర్‌కు నోటీసులిస్తే పార్టీ స్పందించలేదని, కానీ.. ఇతరులకు నోటీసులొస్తే మాత్రం హంగామా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను కాంగ్రెసలో చేరతానన్నది అబద్ధమని చెప్పారు. కొత్త పార్టీ అవసరం తనకు లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలునని వ్యాఖ్యానించారు. కేసీఆరే తన నాయకుడని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయబోనని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. "బీఆర్ఎస‌ను బీజేపీలో కలిపే ప్రయత్నం వందకు 101 శాతం జరుగుతోందన్నారు. తాను జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు అయితే న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, ఎంతవరకైనా పోరాడదామని, తన కోసం బీజేపీలో కలిపి పార్టీ భవిష్యత్తును పాడు చేయొద్దని కోరానని అన్నారు. కేసీఆర్‌ను, పార్టీని మోస్తున్నామని గొప్పగా భావిస్తున్న వాళ్లు.. ఎలాగైనా పార్టీని గంపగుత్తగా బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. "మా నాన్నకు లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పేందిరా బై? నాకు నీతులు చెబుతున్న పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ప్రజా సమస్యలపై పోరాడాలి. కాంగ్రెస్, బీజేపీ దుశ్చర్యలను ఎండగట్టాలి. పార్టీ అధినేతకు రహస్యంగా రాసిన లేఖను ఎవరు బయటపెట్టారని నేను ప్రశ్నిస్తే.. నా బృందమే లీక్ చేసిందంటూ కేసీఆర్ ఇంటి ఆడబిడ్డపైనే తమ పెయిడ్ సోషల్ మీడియా, పెయిడ్ పత్రికలు, యూట్యూబ్ చానళ్ల ద్వారా విషప్రచారం చేస్తున్నారు. పార్టీలో కోవర్టులున్నారంటూ నా మీద పడి ఏడుస్తున్నారు. ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే.. అది మర్యాదేనా? లీకు వీరులను బయట పెట్టమంటే.. గ్రీకువీరులు నాపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ఇక్కడ చాలదన్నట్లు విదేశాల్లో కూడా సోషల్ మీడియా వర్కర్లను పెట్టుకొని దుష్ప్రచారం చేయిస్తున్నారు" అని కవిత ధ్వజమెత్తారు.

### కేసీఆర్‌లాగే నాక్కొంచెం తిక్క..

తనపై కాంగ్రెస్, బీజేపీ వారు సైతం ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తుంటే పార్టీ నేతలు ఏం చేస్తున్నారని కవిత ప్రశ్నించారు." కేసీఆర్‌లాగా నొక్కొంచెం తిక్క. పార్టీ భవిష్యత్తు కోసమే మాట్లాడుతున్నా. నన్ను ఇబ్బందిపెడితే ఒప్పుకోను. నేను నోరు విప్పితే తట్టుకోలేరు. నన్ను కాంగ్రెస్ కోవర్ట్ అన్నారు.. మరి బీఆర్ఎసలో బీజేపీ కోవర్టులు ఉన్నారనుకోవాలా? బీజేపీ నేతలకు చెందిన హాస్పిటళ్ల ప్రారంభోత్సవాలకు వెళ్లిందెవరో అందరికీ తెలుసు" అని కవిత వ్యాఖ్యానించారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, నాకు పదవులమీద ఆశ లేదని, కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలన్నదే తన లక్ష్యమని అన్నారు. లిక్కర్ కేసు సమయంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దన్నారని, జైలుకు వెళ్లివచ్చాక కూడా అడిగానని తెలిపారు. పార్టీ అధినేత సూచన మేరకే ఎమ్మెల్సీ పదవిలో కొనసాగుతున్నానని చెప్పారు. కడుపులో బిడ్డను పెట్టుకొని తెలంగాణ ఉద్యమంలో సైనికురాలిగా పనిచేశానని అన్నారు. తనను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన ఉన్నారు తప్ప.. వారు చేసిన కార్యక్రమాలు ఏమున్నాయని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్, గౌరవం ఉంటుందని, దానిని నేను విస్మరించనని అన్నారు. తనను పార్టీ ఫోరంలో మాట్లాడమంటున్నారని, ఫోరంలో ఏముందని ప్రశ్నించారు.

## జూన్ 3నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు

- అసైన్డ్ భూముల్లో పొజిషన్‌లో ఉన్న వారికి పట్టాలు
- సమీక్షలో భట్టి, తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి





**ఖమ్మం, మే 29 :** వచ్చేనెల 3 నుంచి 20వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సులు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వర్షాకాలం వ్యాధులు, విత్తనాలు, ఎరువులు తదితర అంశాలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన సమీక్షలో వారు మాట్లాడారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే అధికారులదే బాధ్యతన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున అర్హులైన నిరుద్యోగులకు, యువతకు రాజీవ్‌యువ వికాసం కింద మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో విజయవంతంగా చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో అసైన్డ భూములు సాగుచేస్తూ పొజిషన్‌లో ఉన్న పేద రైతులకు పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే విధి విధానాలను ప్రకటిస్తుందని తెలిపారు.

# మేం దాడి చేసేలోపే.. బ్రహ్మోస్‌తో కొట్టారు

## మే 10న తెల్లవారుజామున భారత్‌పై దాడికి సిద్ధమయ్యాం

- తొమ్మిదో తేదీ రాత్రే వ్యూహ రచన చేశాం
- మాకన్నా ముందే భారత్ క్షిపణులతో విరుచుకుపడింది - మా వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయి
- భారత్ దాడులపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలు - శాంతి చర్చలకు ముందుకు రావాలని భారత్‌కు పిలుపు



**న్యూఢిల్లీ, మే 29:** ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ చేసిన దాడులతో తమ వైమానిక స్థావరాలకు జరిగిన నష్టంపై పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ నోరువిప్పారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. తాము దాడి చేసే లోపే భారత్ బ్రహ్మోస్ ప్రయోగించి తమ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. పాకిస్థాన్-తుర్కియే-అజర్‌బైజన్ మధ్య అజర్‌బైజన్ వేదికగా బుధవారం జరిగిన త్రైపాక్షిక సదస్సులో షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మే 10న తెల్లవారుజామున భారత్‌పై తాము దాడి చేద్దామని అనుకున్నామని, ఆ లోపే భారత్ దాడి చేసిందని తెలిపారు. "భారత్ చేస్తున్న దాడులకు బదులు చెప్పాలని మే 9వ తేదీ రాత్రి మేము నిర్ణయించుకున్నాం. 10వ తేదీ ఉదయం ప్రార్థనల అనంతరం, నాలుగున్నర గంటలకు దాడి చేసి శత్రువు(భారత్)కు పాఠం చెప్పాలని అనుకున్నాం. కానీ, దాని కంటే ముందే మా సైన్యం ఊహించని విధంగా భారత్ మరోసారి దాడి చేసింది.రావల్పిండి విమానాశ్రయం సహా అనేక కీలక ప్రాంతాలపై బ్రహ్మోస్ క్షిపణులు ప్రయోగించింది" అని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దాడుల ప్రణాళికను తమ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ తనకు ముందుగానే చెప్పారని షరీఫ్ వివరించారు. ఇక, ఇరుదేశాల మధ్య దీర్ఘకాలిక సమస్యలైన కశ్మీర్, నీటివాటాలు, ఉగ్రవాదం అంశాలపై కూర్చొని మాట్లాడుకుందామంటూ పాక్ ప్రధాని ఈ సందర్భంగా మరోమారు భారత్‌ను కోరారు. శాంతి కోసం ఇరుదేశాలు మాట్లాడుకోవాలని, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ప్రతిపాదించారు. ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి తీర్మానాలు, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కశ్మీర్ సమస్య పరిష్కారానికి సిద్ధమని అన్నారు. అలాగే, సీమాంతర ఉగ్రవాదంపైనా చర్చలకు సిద్ధమన్న షరీఫ్.. ఇరుదేశాల మధ్య వాణిజ్యం తిరిగి ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.

### అప్పటిదాకా మాటల్లేవ్ : భారత్

పాకిస్థాన్‌తో శాంతి చర్చల విషయంలో తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ స్పష్టమైన, కఠినమైన చర్యలు తీసుకునేంత వరకు ఆ దేశంతో ఎలాంటి చర్చలు జరపబోమని పునరుద్ఘాటించింది. అలాగే, సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఇచ్చేంత వరకు సింధు నదీ జలా ల ఒప్పందం అమలు కాదని స్పష్టం చేసింది.

# 1,67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- ఈ ఏడాది 4 రేట్లు అధిక దిగుబడి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత కుమార్ సింగ్



**తొలి సమయం మహబూబాబాద్ మే 28:** గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మేయర్ గుండు సుధారాణి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, తదితరులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళికా, ఇద్దరమ్మ ఇండ్లు, భూ భారతి, వరంగల్ ఎయిర్ పోర్టు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్" పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు గత ఏడాది 33, మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని, ఈ ఏడాది నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి వచ్చిందని, అందుకు అనుగుణంగా జిల్లాలో (239) ధ్యానం కొనుగోళ్లు కేంద్రాల ద్వారా సేకరించినట్లు, ఇంకా కేవలం 3,600 మెట్రిక్ టన్నులు మాత్రమే బ్యాలన్స్ కలదని, రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో సీడ్స్ డీలర్స్ తో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి చెప్పడం జరిగిందన్నారు, యూరియా, డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు చేస్తామని , భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-ద్వారా జిల్లాలో దంతాలపల్లి మండలం లో (627) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అందులో (225) సాదా బైనామాలు ఉన్నాయని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలిపారు. ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తామన్నారు,

# ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

## మద్దిరాల మండల అధ్యక్షుడిగా మహంకాళి వెంకటేశ్వర్లు



**తొలి సమయం తొర్రూరు మే 29**
మద్దిరాల మండలం ఆర్య సంఘం ప్రమాణ స్వీకారం గురువారం మద్దిరాల క్రాస్ రోడ్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీశంకర్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారు. రాజా జిల్లా పొలిటికల మాజీ చైర్మన్ తాటకొండ సీతయ్య ఉపాధ్యక్షులు నూనె నాగన్న మహంకాళి ప్రణీత్ బ్రహ్మదేవర బిక్షం జిల్లా సహాయ కార్యదర్శులు మహంకాళి సోమయ్య మహంకా సూర్యనారాయణ మాడుగుల శంకర్ తోట సురేష్ నూతనకల్ మండలం నుండి గుండా విశ్వనాథం తుంగతుర్తి మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ప్రముఖులు హాజరైన ఇట్టి కార్యక్రమం లో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మహంకాళి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఈగ లక్ష్మయ్య, కోశాధికారిగా వంగపల్లి వెంకన్న, నూతన కమిటీనిజిల్లా అధ్యక్షులవారు ప్రమాణ స్వీకారం చేయించినారు. ప్రమాణస్వీకార్ కార్యక్రమంలో ముదిరాళ్ల మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలపై ఎవరికైనా సహాయ సహకారాలు అందించేటందుకు జిల్లా కమిటీ మండల కమిటీ సిద్ధంగా ఉందని అన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్ని వర్గాల ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే సభ్యులు ఆర్యవైశ్యులు అని అన్నారు

# కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపుకు వాహనాలను ఏర్పాటు

## కాంటా పెట్టి సిద్ధంగా ఉన్న కొనుగోలు కేంద్రానికి వెహికల్స్ పంపించి ధాన్యం తరలిస్తున్నాం.

## తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్.

**తొలి సమయం తొర్రూరు మే 29**
కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెట్టి సిద్ధంగా ఉన్న చోటుకు వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బంది ఆర్టీవో సిబ్బంది సంయుక్తంగా పాల కేంద్రం దగ్గర తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా తొర్రూరు తహసిల్దార్ మాట్లాడుతూ తొర్రూరు మండలం లోని పలు గ్రామాలలోనీ కొనుగోలు కేంద్రాలలో వాహనాలు కొరత ఉండడంతో పాలకేంద్రం చోట తిష్ట వేసి ఖాళీగా వచ్చే వాహనాలను ఆపి అవసరం ఉన్న కొనుగోలు కేంద్రానికి తరలించి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని అన్నారు. గురువారం చీకటాయపాలెం, వెలికట్ట, చర్లపాలెం, అమ్మాపురం, గుర్తూరు, గోపల గిరి, నాంచారి మదూర్, హరిపిరాల గ్రామాలకు 15 లారీలు రెండు డీసీఎంలను తరలించి కాంటాలు పెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. పాల కేంద్రం దగ్గర ఆర్టీవో సిబ్బందితో తిష్ట వేసి ఖాళీగా వస్తున్న లారీలు డీసీఎంలను కొనుగోలు కేంద్రాలకు తరలించామని సహకరించిన డీసీఎం లారీ డ్రైవర్లు ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా కాంటాలు పెట్టి సిద్ధంగా ఉండి వాహనాలు లేకపోతే వెంటనే మాకు తెలియజేస్తే వాహనాన్ని అరేంజ్ చేస్తామని



రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్, రెవెన్యూ సిబ్బంది యశ్వంత్, దూగుంట్ల శ్రీనివాస్, ప్రశాంత్, సుధాకర్, రమేష్, ఆర్టీవో సిబ్బంది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రురులో ఉచిత వైద్య శిబిరం జూన్ 1న వైద్య సేవల మేళా

## HRJR చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో

**తొలి సమయం తొర్రూరు మే 29**
తొర్రూరు మండల కేంద్రంలో జూన్ 1వ తేదీన తొర్రురులో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చనున్నారు, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొర్రురు లోని జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో జరగనుంది..ఈ వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు వివిధ విభాగాల్లో




సేవలు అందించనున్నారు. జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు మరియు ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత చికిత్సలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు HRJR ట్రస్ట్ ఫౌండర్ %ద% ఛైర్‌పర్సన్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించ నున్నారు.. ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని, తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని, మరిన్ని వివరాల కోసం క్రింది నంబర్లకు సంప్రదించవచ్చు:

## ఫారెస్ట్ అధికారుల వేధింపులకు నిరసనగా

# "ఆదిమ గిరిజన బాధిత రైతుల" రిలే నిరాహార దీక్షలు



**తొలి సమయం/ అసిఫాబాద్ / కొమురం భీం జిల్లా :**
ఆదిమ గిరిజన రైతులు ఫారెస్ట్ అధికారుల వేధింపులకు నిరసనగా సమస్యల పరిష్కారం కొరకు ఆదిమ గిరిజన భూరక్షణ కమిటి, రాజ్ గోండు సేవా సమితి, గోండ్ వాన పంచాయత్ రాయ్ సెంటర్ నాయకులు చేపట్టిన మొదటి రోజు రిలే నిరాహారదీక్షలు ఈ రోజు గురువారం నాడు కుంరం భీము ఆదివాసి భవనంనుండి ర్యాలీ నినాదాలతో కలెక్టరేట్ భవనం వరకు కొనసాగింది. కలెక్టర్ భవనం ముందు చింతల మానేపల్లి అటవీ అధికారుల బాధిత రైతులు మండల సర్మేడీ ఆధ్వర్యములో ఆదిమ గిరిజన భూరక్షణ కమిటి, రాజ్ గోండు సేవా సమితి, గోండ్ వాన పంచాయత్ రాయ్ సెంటర్ నాయకత్వాన మొదటి రోజు రిలే నిరాహార దీక్ష జయప్రదం అయ్యింది. ఈ రిలే నిరాహారదీక్షలలో ఆదివాసీ తెగల నాయకులు పెంధోర్ సుధాకర్, కుర్సెంగా మోతిరాం, ఆడ తాను, మడవీ శ్రీనివాస్. ఆత్రం చందన్న, కుడ్మేత మారుతి, ఆత్రం రఘు, పర్చకీ బాది రావ్, పర్చకి కేశారావు, సురపామ్ మరు, ఆత్రం. లింగు, పోర్తెటి ప్రభాకర్, సోయాం చిన్నన్నా, కుంరం మంతయ్యా, మడవి. నరసింహ రావు, మడవీ గుణ్వంత్రావు, కొడపా శంకర్, మంగం విషం రావు. ఆత్రం భీమ్ రావు, బుర్సపోచయ్య, సిడం అర్జు దాదా, భావనే బాపురావు, గంగాదార్ తరోటీ, అటవీ శాఖ బాధిత రైతులు, రాయ్ సెంటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు ముందుగా అమరజివి కుంరం భీము చిత్ర పటమునకు నివాళులు అర్పించి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు.

# హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డికి కృతజ్ఞతలు

## కొడకండ్లకు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు

**తొలి సమయం కొడకండ్ల మే 29**
కొడకండ్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలిపోయిందికై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డిలు నిరంతరం కృషి చేస్తున్నారని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ తెలిపారు. కొడకండ్లను ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దేందుకై ఇచ్చిన మాటకు కట్టుబడి రూపాయలు 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించడం జరిగింది. వెనుకబడ్డ కొడకండ్ల మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా మారనుంది పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాలను కూడా ఎమ్మెల్యే ముందస్తుగానే పరిశీలన చేసి కొడకండ్ల మండలానికి చేయూతనివ్వడం పట్ల కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయు చున్నాము.





# కొల గాని ప్రసాద్ సేవలు మరువలేనివి

## పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడు.

## కోలగాని ప్రసాద్ స్థూప ఆవిష్కరణలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29**
సుజాతనగర్ మండలంపేదల సమస్యల పై సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన కోలగాని ప్రసాద్ సేవలు ఎప్పటికీ మరువలేమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారుగురువారం మండల కేంద్రంలో కొలగాని ప్రసాద్ స్థూపం ఆవిష్కరణ సిపిఐ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొడ్డు కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రసాద్ పోలీస్ రెవెన్యూ సమస్యలు వచ్చిన స్వచ్ఛందంగా సమస్యలు ఎదుర్కొని పేద ప్రజల కోసం పనిచేశారన్నారుదాదాపు 50 సంవత్సరాల నుండి వారి కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధతిగా పనిచేస్తున్నారు అన్నారు 2009లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు మెజార్టీ ఓట్లు సుజాతనగర్ ప్రాంతం నుండి వచ్చాయని ఈ ప్రాంత ప్రజలు ఆప్యాయతలు ప్రేమ అభిమానం చూపిస్తున్నారని అన్నారుఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి రోడ్లు డ్రైనేజీ బ్రిడ్జిలు త్రాగునీరు సాగునీరు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రస్తుతం ఒక కోటి 20 లక్షల రూపాయలతో ప్రధాన రహదారి రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీలు మంజూరు చేస్తున్నామన్నారుకార్పొరేషన్ ఏర్పాటు జరిగినా స్థానికంగానే కార్పొరేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు పరిశ్రమలు వస్తాయని పేద ప్రజలకు మెప్మా ద్వారా ఉపాధి దొరుకుతుందని అన్నారు ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని చెప్పారు అనంతరం సిరిపురం సీతంపేటలో స్థూపావిష్కరణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కూనంనేని కి ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా చుంచుపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శీను సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాలూరి పాపారావు రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు ధర్మారావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిలా శ్రీనివాస్ ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ వీర్ల దుర్గాప్రసాద్ మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ సిపిఐ నాయకులు లావుడియా గోపి భూక్య శ్రీను కుమారి కృష్ణ దండు సురేష్ చిట్లూరు కిషోర్ మేరా మహేష్ మేకల వెంకటేష్ నరసింహారావు సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నాయకుడు లాల్ సింగ్ నాయక్

# గ్రంధాలయ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలి

## ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29**
చుంచుపల్లి మండలం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోత్ గీత కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారని, అయినా కూడ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ తరపున కృషి చేశామన్నారు. రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు సముచిత స్థానం కల్పించలేదని , ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని, త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేసి అనేక తప్పుడు కేసులు ఎదుర్కొని కూడ గిరిజన సామాజిక వర్గాన్ని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ద్వారా నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభుత్వ ఏర్పాటు కోసం కీలకంగా పనిచేసిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కీలకమైన గ్రంథాలయ చైర్మన్ పోస్టును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అభ్యుదయ వాది లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వడం ద్వార గిరిజన లంబాడాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో లంబాడా సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర నామినేటెడ్ కమిటీ పదవుల భర్తీలోనూ ఇదే తీరు కనిపించిందని వారు ఆరోపించారు. దీంతో చాలా మంది లంబాడా సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి లోనవుతున్నారని, రాబోయే రోజుల్లో భర్తీ చేయనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదివితో పాటుగా డైరెక్టర్ పదవుల్లో, గిరిజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు బోడ లక్ పతి బానోత్ చందర్ బానోత్ హరి బోడ రామ చందర్ లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశం

### మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీలక సూచనలు..



**తొలి సమయం తొర్రూరు మే 29**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయ పనులు, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇల్లు పథకం, భూభారతి, వరంగల్ ఎయిర్పోర్ట్ అభివృద్ధి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సమగ్రంగా చర్చ జరిగింది..ఈ సమీక్షలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, భూక్యా మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాలకుర్తి నియోజ కవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు మరియు కాంట్రాక్టర్లపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని, జాప్యం లేదా తప్పులేమీ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ధాన్యం సమయానికి సేకరించబడేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు..ఇందిరమ్మ ఇల్లు పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ పథకం అన్యాయంగా అనర్హులకు చేరనీయకూడదని స్పష్టం చేశారు..వ్యవసాయంపై మాట్లాడుతూ, నకిలీ విత్తనాల లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేసే అక్రమాలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని, రైతులకు యూరియా వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు..ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..ఈ సమీక్ష సమావేశం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి. పాలకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నేతలు హరిశ్చందంగా వివరించారు..

# పాలకుర్తికీ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజురూ

### ఫలించిన ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి కృషి

**తొలి సమయం రాయపర్తి మే 29**

రాయపర్తి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలకుర్తికీ సుమారు రెండు కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజురూ చేసిన శుభ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్న కార్యక్రమం..రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి మాట్లాడు తూ.నియోజకవర్గానికి రెండు కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శు భ సందర్భంగా మండల కేంద్రంలో పాలాభిషేకాన్ని నిర్వహిం చినట్లు తెలిపారు,ఈ ప్రాజెక్టు సాధిం చడంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ప్రధానంగా నిలిచిందని, నియోజకవర్గ భవిష్యత్తు తరాల అభివృద్ధికి బలమైన పునాది ఈ పాఠశాల కానుందని,గ్రామీణ పేద గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యతమైన విద్య అందించ బడుతుందని అన్నారు,గత మూడు శతాబ్దాలుగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా ఝాన్సీ రాజేందర్ గారి కుటుంబం అందరికి ఆదర్శనీయం అన్ని



అన్నారు,ఈ కార్యక్రమంలో..బ్లాక్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పెంచుతూ అన్నదాతులకు

# శుభవార్త చెప్పిన మన మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.




**తొలి సమయం వరంగల్ మే 29**

నరేంద్ర మోడీ ప్రభుత్వం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.వరికి మద్దతు ధర పెంపుతో క్వింటాకు – రూ. 2,369అందుకోసం రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపు పెట్టుబడిపై రైతులకు 50% లాభం కలిగేలా వడ్డీ రాయితీకై రూ. 15,642 కోట్ల నిధులు గతేడాదితో పోలిస్తే పెరిగిన %మీా% వివరాలు:నువ్వులు: క్వింటాల్కు రూ.579పత్తి: క్వింటాలు రూ.589రాగి: క్వింటాలు రూ.596నైజర్ సీడ్: క్వింటాలు రూ.820ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, %ూజా% ఛైర్మన్ బుద్దే శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ మాదిరెడ్డి దేవేందర్,జిల్లా ఉపాధ్యక్షులు రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన వనరుల కల్పన, పరిపాలన, పాల సేకరణకు

# సంబంధించిన అంశాలపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు

**తొలి సమయం వరంగల్ మే 29**

మహాజనసభ సమావేశం అనంతరం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సతీష్ ఆరదులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల మహిళా డెయిరీకి సంబంధించిన మౌలిక వసతుల కల్పన, మహిళ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం,నేచురల్ ఫార్మింగ్ పై నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్, జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా, వి-హబ్, వ్యవసాయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన వనరుల కల్పన, పరిపాలన, పాల సేకరణకు సంబంధించిన అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు అవసరమైన భవన నిర్మాణం, వసతుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.పరకాల నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో పరిశీలించిన అంశాలు గ్రామాల్లో ప్రస్తుత పశువుల సంఖ్య, ఇప్పుడు ఉన్న పాల దిగుబడి, పశు గ్రాసం, తదితర అంశాలను డెయిరీ డెవలప్ మెంట్ అధికారులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అదేవిధంగా దామెర మండలం ల్యాదెల్లలోఏర్పాటు చేస్తున్న మహిళా నైపుణ్యాభి వృద్ధి శిక్షణ కేంద్రం జూన్ నెలలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అక్కడ కావలసిన వనరులను త్వరగా సమకూర్చాలన్నారు. నేచురల్ ఫార్మింగ్ కోసం జిల్లాలో 10 మండలాల్లోని పది గ్రామాలను ఎంపికయ్యాయని, ఈ గ్రామాలే కాకుండా ఇతర గ్రామాల్లోనూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులు ప్రకృతి



వ్యవసాయంలో సాగే విధంగా ప్రోత్సహించేలా సహకార శాఖ అధి కారులు కృషి చేయాల న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసా యాన్ని ప్రోత్సహించేందుకు నగదు ప్రోత్సాహకాన్ని అందించనుందన్నారు. మండలం లోని ఎంపిక చేసిన ఒక్కో గ్రామంలో 125 ఎకరాలకు బదు లుగా అధిక మొత్తంలో సాగయ్యే విధంగా అధి కారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు రవీందర్ సింగ్, అనురాధ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు..

# మాజీ ఏమెల్యే నన్నపునేని నరేందర్ చేత వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

### వరంగల్ తూర్పు టీజేఎఫ్ జర్నలిస్ట్ లు

**తొలి సమయం వరంగల్ మే 29**



ఈ రోజు టీజేఎఫ్ 25 వసం తాలు పూర్తి చేసుకున్న సంద్ఃభంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభల ను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్ ఆదేశాల మేరకు %ఖఔజీ ఎ%-143 తెలంగాణ ఎలెక్ట్రానిక్ మీడియా వరంగల్ అధ్యక్షుడు మిట్ట నవనీత్ కార్యదర్శి నీలం శివ కోశాధికారి శ్రీనివాస్ అధ్వర్యంలో వరంగల్ తూర్పు మాజీ ఏమెల్యే నన్నపునేని నరేందర్ చేత వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేసిన వరంగల్ తూర్పు టీజేఎఫ్ జర్నలిస్ట్ లు ఈ కార్యక్రమంలో %వఎంబ% సీనియర్ జర్నలిస్టు లు బండి రవి వేషాల పూర్ణ చందర్ కమటం వేణుగోపాల్ ఉపాధ్యక్షులు ఎండీ అమీర్ సహాయ కార్యదర్శి ప్రభాకర్ కృష్ణ సోటాల హరినాథ్

పాల్గొన్నారు

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజనసభ

**తొలి సమయం వరంగల్ మే 29**



హనుమకొండ పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాల న్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవం తంగానిర్వహించాలన్నారు.డెయిరీనివిజయవంతంగాాంచేందుకు సమర్థవ ంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాల న్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు షోకాజ్ నోటీసులు

తొలి సమయం వరంగల్ మే 29



బిజెపిలో బీఆర్ఎస్ పార్టీని విలీనియం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అంటూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కవిత వ్యాఖ్యలకు మరి కాసేపట్లో ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చేందుకు బీఆర్ఎస్ హై కమాండ్ సిద్ధమైనట్టు తెలుస్తుంది..పార్టీలోని నేతలపై విమర్శలు చేసినందుకు అంతర్గత వ్యవహారాల గుర్తించి మాట్లాడినందుకు మరికొద్దిసేపట్లో బీఆర్ఎస్ ఆమెకు షోకాజ్ నోటీసులు ఇవ్వబోతున్నట్టు సమాచారం అందుతోంది. కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అవ్వడం, ఆమెపై సోషల్ మీడియాలో దాడి జరగడంతో కవిత మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిట్ చాట్‌లో కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించా రు. తాను తన తండ్రికి ఎన్నిసార్లైనా లేఖలు రాస్తానని అడగడానికి మీరెవరు అంటూ తన సోదరుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్షంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తన లేఖను ఎవరు లీక్ చేశారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తనకు కేసీఆర్ ఒక్కరే బాస్ అని స్పష్టం చేశారు. తనపై జైలుకు వెళ్లిన నాటి నుండి కుట్ర జరుగుతోందని అన్నారు. తనపై తప్పుడు వార్తలువ వస్తే బీఆర్ఎస్ ఎందుకు స్పందించలేదని నిలదీశారు. పార్టీ వాళ్లే సోషల్ మీడియాలో తనపై టార్గెట్ చేశారని ఆరోపించారు. వీటితో పాటూ కవిత మరికొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇవ్వనుంది అనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ షోకాజు నోటీసులు ఇస్తే కవిత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**నియోజకవర్గంలో సుమారు 35కోట్లతో సబ్ స్టేషన్లు నిర్మాణం**

**సాగరం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



తొలి సమయం వరంగల్ మే 29

జఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలో 2కోట్ల 29లక్షల వ్యయతో నిర్మించనున్న 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలలలో పూర్తి చేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు, రైతులకు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ద్వారా లో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. సాగరం సబ్ స్టేషన్ నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసి దసరా కానుకగా ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. సాగరం గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతి త్వరలోనే గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ రోడ్డు వరకు బీటి రోడ్డు మంజూరు చేస్తానాని తెలిపారు. అలాగే గ్రామంలో 30లక్షల అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలో 16ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగేతే ఎకు చెప్పండని వారి సంగతి నేనుచూసుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకుని వారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావధిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాదించిన వారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలలోనే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే 3ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. 5ఏళ్ళు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని మీరు ఎందుకు తొందరపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉంచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని వెల్లడించారు. ఇంత గొప్ప పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య , విద్యుత్ శాఖ %ాజు, ఇజు%, ఎమ్మార్వో, ఎంపడివో ఇతర విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి

**దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



తొలి సమయం వరంగల్ మే 29

మంత్రి కొండా సురేఖతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణ,వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపైకలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటిగీ హనుమకొండ: నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలైత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85% ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియ జేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను సంబంధిత ఎమ్మెల్యేలకు కలెక్టర్లు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. . ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిం చాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేం దుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40% ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మేట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్పున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ట్రక్ షీట్ సమస్య తన నియోజక వర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజక వర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101